మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## సీఎం కేసీఆర్ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జీఎంఆర్

**అమీన్‌పూర్, నవంబర్18 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 23న పటాన్‌చెరులో నిర్వహించనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పరిశీలించారు. అమీన్‌పూర్ మండలం ఎల్లంకి కళాశాల సమీపంలో 15 ఎకరాల సువిశాల ప్రాంగణంలో పూర్తిస్థాయిలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి సుమారు లక్ష మంది కార్యకర్తలతో సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.


సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

## రైతులను ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్, బిజెపిలకు లేదు

### రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు పాకాల శ్రీహరి

**గజ్వేల్, నవంబర్ 18 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులను ఓటు అడిగే హక్కు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు లేదని రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు పాకాల శ్రీహరి పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ రైతులను నట్టేట ముంచిందన్నారు. ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పి రుణమాఫీ చేయకపోవడంతో పాటు బ్యాంకుల్లో రైతులు వడ్డీలు కట్టలేక ఇబ్బంది పడ్డారన్నారు. రాజాలాగా బతకాల్సిన రైతులు తెలంగాణ రాష్ట్రంలో ఆగమయ్యారని, తొమ్మిది సంవత్సరాల కాలంలో రైతుల నుండి అనేక ఎకరాల భూములను లాక్కున్నారన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రెండూ ఒకటేనని, వారికి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని విమర్శించారు. కేంద్రం రైతులకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, శ్రీధర్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి అజ్గర్, మామిడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ఓటరు సమాచార స్లిప్‌ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షిషా

## ఇంటింటికి తిరిగి ఓటర్‌స్లిప్‌లను సమాచార స్లిప్‌లను పంపిణీ చేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**నర్సాపూర్, నవంబర్ 18.ప్రభాతవార్త:** బిఎల్‌వో, బిఎల్‌వో సూపర్ వైజర్‌లు ప్రతి ఇంటింటికి తిరిగి ఓటర్ స్లిప్‌లను, సమాచార స్లిప్‌లను పంపిణీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనీ, జడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లోఆయన ఓటర్లకు ఓటర్ల స్లిప్‌లు, సమాచార స్లిప్‌లను అందించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ పోలింగ్ రోజుకు కొన్నిరోజులే ఉన్నందున బిఎల్‌వోలు, బిఎల్‌వో సూపర్ వైజర్‌లు ప్రతి ఇంటింటికి తిరిగి వారికి ఓటర్ సమాచార స్లిప్‌లను పంపిణీ చేయాలన్నారు. రోజుకు 200 ఓటర్లకు ఈ సమాచార స్లిప్‌ల ను పంపిణీ చేస్తె త్వరితగతిన పంపిణీ పూర్తవుతుందని అన్నారు. ఓటరు స్లిప్ లతో పాటు ఓటర్ గైడ్, సివిజిల్, కర పత్రాలు ప్రతి ఓటర్‌కు అందించాలని సూచించారు. ఓటరు లేకపోయినట్లైతే వారి కుటుంభ సభ్యులకు మాత్రమే ఇవ్వాలన్నారు. ఓటరు స్లిప్ లు తీసుకున్నవారి సంతకాలు, వేలిముద్రలు తీసుకోవాలని ఆయన తెలిపారు. సెక్టార్ అధికారులు ఖచ్చితంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. బిఎల్‌వోలు, బిఎల్‌వో సూపర్ వైజర్‌లు రాజకీయ పార్టీల భూత్ లేవల్ ఎజెంట్లకు సమాచారం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ కమీషనర్ వెంకట్‌గోపాల్, ఆర్ఐ ఫైజల్, బిఎల్‌వో సూపర్ వైజర్ విజయలక్ష్మి, బిఎల్‌వో మౌనిక, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ కమాండ్ కంట్రోల్ రూం పరిశీలన


కమాండ్ కంట్రోల్ రూంను పరిశీలిస్తున్న పోలీసు పరిశీలకులు సంతోష్ కుమార్ తుకారాం, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

**మెదక్ అర్బన్, నవంబర్18 ప్రభాతవార్త :** నూతన జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయాన్ని శనివారం సందర్శించిన మెదక్ జిల్లా పోలీసు పరిశీలకులు సంతోష్ కుమార్ తుకారాంను జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని పూలమొక్క అందజేసి సాదరంగా ఆహ్వానించారు. పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శినితో కలిసి జిల్లా కమాండ్ కంట్రోల్ రూంను పరిశీలించారు. ఎస్పీ రోహిణి ప్రియదర్శిని కమాండ్ కంట్రోల్ రూం పనితీరును తెలియజేస్తూ తాము కమాండ్ కంట్రోల్ ద్వారా ఏ విధంగా విధులను నిర్వహిస్తున్నామనే అంశాలను వివరంగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు పరిశీలకులు సంతోష్ కుమార్ తుకారాం మాట్లాడుతూ జిల్లా సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎన్నికల పరిశీలకులుగా తాము వచ్చినట్లు తెలిపారు. గత ఎన్నికల మాదిరిగానే ఈ సారి ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరిగే విధంగా ప్రజలు నిర్భయంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా కృషి చేయాలని సిబ్బందికి తెలిపారు. అలాగే ఎన్నికల్లో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, అలసత్వం చేయకూడదని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాల్సిన బాధ్యత మనపై ఉంటుందని, ఎన్నికల్లో అన్ని అంశాలపై జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీ సీఐ సందీప్‌రెడ్డి, ఎంటీఆర్ఐ నాగేశ్వర్‌రావు, కమాండ్ కంట్రోల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను విధిగా తెలపాలి

### అభ్యర్థులకు వ్యయ పరిశీలకులు విజయ్ కృష్ణ విలాన్

**జహీరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** శాసన సభ ఎన్నికలను పురస్కరించుకుని ఎమ్మెల్యే అభ్యర్థులు నామినేషన్ వేసన నాటి నుంచి ఎప్పటికప్పుడు తమ ఎన్నికల ఖర్చులను రిటర్నింగ్ అధికారి కార్యాలయం రిజిస్టారులో నమోదు చేయాలని ఎన్నికల పరిశీలకులు విజయ్ కృష్ణ విలాన్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థులు, అభ్యర్థులు పోలింగ్ ఏజంట్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఎన్నికలు ముగిసేంత వరకు అభ్యర్థులు తమ ఖర్చులను విధిగా వివరించాలన్నారు. ఏమైన అభ్యంతరాలు ఉంటే సహాయ వ్యయ పరిశీలనకు వివరించాలన్నారు. సమావేశంలో రిటర్నింగ్ అధికారి కే వెంకారెడ్డి, తహసీల్దార్ ఎస్ రవీందర్, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, బిఎస్పీ అభ్యర్థుల ఏజంట్లు, ఆయా రాజకీయ పార్టీల అభ్యర్థులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే అభ్యర్థులు, ఏజంట్లతో సమావేశమైన వ్యయ పరిశీలకులు విజయ్ కృష్ణ విలాన్

# పల్లా గెలిచిన నెలరోజుల్లోనే చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేస్తా

### చేర్యాలలో ఆశీర్వాద సభలో సీఎం కెసిఆర్

**చేర్యాల, నవంబర్ 18, ప్రభాతవార్త:** పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలిచిన నెలరోజుల్లోనే చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేస్తానని సీఎం కెసిఆర్ హామి ఇచ్చారు. శనివారం సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కెసిఆర్ పాల్గొని మాట్లాడుతూ ఇక్కడి ప్రాంతంలో తనకు అనేక మంది స్నేహితులు ఉన్నారన్నారు. చేర్యాలకు వస్తే సొంత ఇంటికి వచ్చినట్లు ఉందని, ఇక్కడే హిందీ నేర్చుకున్నానన్నారు. చేర్యాల పట్టణంలో పెద్ద చెరువు సుందరీకరణతో పాటు మిని స్టేడియం కూడా మంజూరు చేస్తానని, ఇప్పటికే డబల్ రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి అడిగిన ప్రతి ఒక్క పనిని తప్పకుండా నెరవేరుస్తానన్నారు. పల్లా నిత్యం తన వెంటే ఉంటాడని, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని మించి అభివృద్ధి చేస్తాడన్నారు. రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించి ఈ ప్రాంతానికి కావలసిన నిధులు తెచ్చు కొండన్నారు. సభలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ తాటికొండ రాజయ్య, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు, ప్రభుత్వ మాజీ విఫ్ బోడకుంటి వెంకటేశ్వర్లు, చేర్యాల ఎంపిపి కరుణాకర్, మద్దూరు ఎంపిపి కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్‌నర్సయ్య, చేర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మరాజీవ్‌రెడ్డి, కౌన్సిలర్లు చంటి, సతీష్, నరేందర్ నాయకులు శివగారి అంజయ్య, చింతల పర్శరాములు, తాటికొండ సదానందం, తాండ్ర సాగర్ తదితరులు పాల్గొన్నారు.


చేర్యాలలో ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సీఎం కెసిఆర్, పాల్గొన్న ప్రజలు


రోడ్డుపై మృతి చెందిన నిర్మల

## బైక్ వీల్‌లో చీరచిక్కుకుని రోడ్డు ప్రమాదం

### మహిళ మృతి

**అల్లాదుర్గం, నవంబరు 18, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనం టైరులో చీర చిక్కుకున్న సంఘటనలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని కాగితంపల్లి గ్రామ శివారులో శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణఖేడ్ మండలం అబ్బెంద గ్రామానికి చెందిన దొంతి తుకారాం తన భార్య నిర్మల, బాబుతో కలిసి ద్విచక్ర వాహనంపై హైద్రాబాద్ నుంచి గ్రామానికి వెళుతున్న క్రమంలో అల్లాదుర్గం మండలం కాగితంపల్లి గ్రామ శివారులో నిర్మల చీర కొంగు ద్విచక్ర వాహనం చక్రంలో చిక్కుకోవడంతో వాహనం బోల్తా పడగా ప్రమాదంలో మహిళ అక్కడికి అక్కడే మృతి చెందిందన్నారు. వాహనం తోలుతున్న భర్త తుకారంకు స్వల్ప గాయాలయ్యాయన్నారు. పోస్టు మార్టం నిమిత్తం నిర్మల మృతదేహానికి పోస్టు మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ప్రవీణ్‌రెడ్డి పేర్కొన్నారు.

# హుస్నాబాద్ ఎన్నికల బరిలో తండ్రి కోసం తనయ..!

**అక్కన్నపేట, నవంబరు18, ప్రభాతవార్త**

హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల బరిలో నిలిచిన హుస్నాబాద్ శాసనసభ బిఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీష్ కుమార్ తనయ డాక్టర్ పూజిత తనదైన శైలిలో నియోజకవర్గంలో పర్యటించి తన తండ్రి విజయం కోసం ఓటర్లను ప్రసన్నం చేసుకుంటూ గెలుపు కోసం శ్రమిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం డాక్టర్ పూజిత నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలంలో పర్యటించి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలనుండి అపూర్వ స్పందన లభించింది. ఈ రెండుమార్లు తన నాన్న సతీష్‌కుమార్ ప్రజల సంక్షేమానికి పాటుపడిన తీరును వివరిస్తూనే ఇందుకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమపథకాలతో పాటు అభివృద్ధిని చేసిన తీరును కూలంకషంగా ప్రజలకు తన తండ్రి ఎలాంటి వివాదాలకు తావ్వికుండా ప్రజలందరితో కలిసిమెలిసి ఉంటూ ప్రజల్లో మమేకమైన తీరును ప్రజల ముందు గుర్తుచేసుకున్నారు. ఈ విషయలన్నిటిని ప్రజలు మరిచిపోకుండా మననం చేసుకుంటూ ఈ మారు సార్వత్రిక ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో పాటు విజయాన్ని అందించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ మరింత హుస్నాబాద్ నియోజకవర్గాన్ని పరుగులు పెట్టించే అవకాశాన్ని సతీష్‌కుమార్‌కు కల్పించాలని ప్రజలను వేడకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పూజిత వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెసరు సాంబరాజు, వ్యవసాయమార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు కాసర్ల అశోక్‌బాబు, అక్కన్నపేట మండలం జన గామ గ్రామనాయకులు పాల్గొన్నారు.


అకన్నపేట మండలంలో గ్రామగ్రామాన తిరుగుతూ ప్రచారం చేస్తున్న తనయ పూజిత

## కొడకండ్లలో డబుల్ బెడ్‌రూం ఇళ్ళు అమ్ముకున్న బిఆర్ఎస్ నేతలు

### ఆందోళనకు దిగిన బాధితులు


సాంక్షన్ లీస్టులో తమ పేర్లను చూపుతున్న బాధితులు

**గజ్వేల్, నవంబర్ 18 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్ళ పథకంలో అవకతవకలు జరిగాయని కొడకండ్ల గ్రామంలో డబుల్ బెడ్‌రూం బాధితులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలను నిరుపేదలైన వారిని సెలక్షన్ లీస్టులో పొందుపరిచి డబుల్ బెడ్‌రూం ఇళ్ళ సాంక్షన్ వచ్చిన తర్వాత మాకు ఇవ్వకుండా మా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధి, సీనియర్ నాయకులతో పాటు గ్రామ పార్టీ అధ్యక్షుడు అందరు కలిసి డబుల్ బెడ్‌రూం ఇళ్ళను అమ్ముకున్నారని ఆరోపించారు. దీనికి సంబంధించి అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని, న్యాయం మాత్రం జరగలేదని వాపోతున్నారు. గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇలాంటి సంఘటనకు పాల్పడడం దారుణమన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధిగా గ్రామంలో నిరుపేదలను గుర్తించాల్సిందిపోయి వారికి డబుల్ బెడ్‌రూంలను వేరేవారికి అమ్ముకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్‌రూం బాధితులు పులిమామిడి స్వప్న, జకిరాబేగం, ఎడ్ల సత్యమ్మ, ఎరుకల నర్సమ్మ, కళ్యాణి, నరేష్, హాజీముద్దీన్, మహ్మద్ అన్వర్, ఎరుకల కిష్టయ్య, నడిగోటు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలే వేరు..ప్రచారానికి వారే..

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 18, ప్రభాతవార్త :** ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో బాగంగా అన్నీ పార్టీల ప్రచారాలు జోరందుకున్నా యి. ఎన్నికల ప్రచారంలో దాదాపు అన్ని పార్టీలు అద్దె కార్యకర్తలపైన ఆధారపడ్డవే. నియోజకవర్గ పరిధిలోని చాలా వరకు గ్రామాల్లో, పట్టణాల్లో సైతం ఉదయం ఓ అభ్యర్థి వెంట, సాయంత్రం మరో అభ్యర్థి వెంట తిరుగు తూ కొంతమంది జనం రెండు పూటలా సంపాదించుకుంటున్నారు. ఇదే పరిణామం దాదాపు అన్ని ప్రాంతాల్లో జరుగుతుంది. ఎన్నికలు వచ్చాయంటే మామూలుగా కూలీ, నాలీ చేసుకునేవారు వారి పనులకు ఎగనామం పెట్టి పార్టీల ప్రచారానికి వెళ్తున్నారు. వ్యవసాయ పనులుకు కూలీలు దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలు వురు అంటున్నారు. అసలే వరికోతల సమయం కావడంతో రైతన్నలకు ఈ ఎన్నికలు కొంచెం ఇబ్బందులకు గురి చేస్తున్నాయనే చెప్పాలి. కూలీకి వెళ్తే ఉదయం నుండి సాయంత్రం వరకు పనిచేస్తే మాకు 200 నుండి 300 రూపాయల వరకు వస్తుందని, అదే ఎన్నికల ప్రచారంలో ఆపార్టీల కండువాలు వేసుకొని రెండు గంటలు తిరిగినా 500వరకు డబ్బులు ఇస్తున్నారని, అంతేకాకుండా మధ్యా హ్నం సమయంలో భోజనాలు కూడా ఉంటాయని పలువు రు మహిళలు నిర్మొహమాటంగా చెపుతున్నారు. ఒక్కొక్క సారి ఉదయం ఒక పార్టీ, సాయంత్రం వేళల్లో మరో పార్టీకి కూడా ప్రచారంలో వెళ్తున్నామని అప్పుడు సుమారు వేయి రూపాయల వరకు సంపాందించుకుంటున్నామని అంటున్నారు. ఇక పురుషుల విషయానికొస్తే మందు, విందుతో పాటు ఈ ఎన్నికల సమయంలో రోజుకు వేయి రూపాయల నుండి 1500ల వరకు సంపాదించుకుంటున్నా మని అంటున్నారు. ఎన్నికలు ఎప్పటికి ఉండవు కదా? ఇలా ఎన్నికలొచ్చినప్పుడే సంపాదించుకుంటున్నామని, ఓటు వేసే మాట అటుంచి, ఏ పార్టీకైనా మేము ప్రచారం చేసేందుకు వెళ్తామని, అందులో తప్పేముందని వారు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైన పార్టీలకు ప్రచారంలో జనం కావాలంటే ఇలా అద్దె కార్యకర్తలపై ఆధారపడక తప్పడం లేదు.


ఎన్నికల ప్రచారంలో మహిళలు, పురుషులు

## ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

### ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**నర్సాపూర్, నవంబర్ 18.ప్రభాతవార్త:** ఎవ్వరి ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా సాదారణ ఎన్నికల పరిశీలకులు బిపి ఐఏఎస్ పృదీ =్వరాజ్ లు పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని విష్ణు వైఫర్ కళాశాలలో స్విప్ కార్యక్రమంలో బాగంగా నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను, మీరు కూడ ఓటు వేయండి అనే కార్యక్రమంలో జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా సాదారణ ఎన్నికల పరిశీలకులు బిపి ఐఏఎస్ పృద్వీరాజ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుండి స్విప్ కార్యక్రమంలో బాగంగా గ్రామాల్లో ఓటు హక్కు వనియోగించుకోవాలని వివిద కళారూపాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. మెదక్ జిల్లాలో 579 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల కమీషన్ గుర్తించిన 13 రకాల గుర్తింపు కార్డులను వెంట తీసుకొని పోయి ఓటు వేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండి కొత్తగా ఓటు హక్కుపొందిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమని దీనిని సద్వినియోగం చేసుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ మేరకు పోలింగ్ రోజు ఎక్కడికి వెళ్ళకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రలోభాలకు లొంగకుండా ఓట్లు వేస్తామని యువ ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లా సాదారణ ఎన్నికల పరిశీలకులు బిపి ఐఏఎస్ పృద్వీరాజ్ మాట్లాడుతూఎన్నికల కమీషన్ నియమ నిభందనలు పాటిస్తూ పండగ వాతావరణంలో ఓటర్లందరు నిష్పక్షపాతంగా, స్వచ్ఛందంగా, ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మెదక్ జిల్లాలో ఉన్న ఓటర్లందరు తమ ఓటు హక్కును వినియోగించుకొని మెదక్ జిల్లా సత్తాచాటాలని అన్నారు. ఈకార్యక్రమంలో డిడబ్ల్యుఓ అధాకారి బ్రహ్మాజీ, సిడిపిఓ హేమాబార్గవి, డిఎస్‌పి యాదగిరిరెడ్డి, మైన్స్ అండ్ జియాలజీ జయరాజ్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేశ, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


ఓటు హక్కును వినియోగించుకుంటాం అని ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, తదితరులు

## తనను గెలిపిస్తే మీతోనే ఉంటా.. అభివృద్ధి చేసి చూపిస్తా

### చేర్యాల ప్రజా ఆశీర్వాద సభలో పల్లారాజేశ్వర్‌రెడ్డి

**చేర్యాల, నవంబర్ 18, ప్రభాతవార్త**

తనను గెలిపిస్తే మీవెంటే ఉంటా... అభివృద్ధి చేసి చూపిస్తానని జనగామ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం చేర్యాలలో నిర్వహించిన ప్రజా అశీర్వాద సభలో సీఎం కెసిఆర్ పాల్గొనిగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్‌తో కొట్లాడి నియోజకవర్గానికి కావలసినన్ని నిధులు తెస్తానని ఆయన అన్నారు. కొమ్మూరి తన ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని నేను కూడా ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తినే నన్నారు. ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూడాలని ఎన్నికలు రాగానే కొందరు ప్రజలకు మాయ మాటలు చెప్పిమోసం చేయడానికి వస్తుంటారన్నారు. కాంగ్రేస్, బీజేపిలను నమ్మి ప్రజలు మోసపోవద్దని తెలిపారు. నియోజకవర్గంలో సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

# కూకట్‌పల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న మాధవరం కృష్ణారావు

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 18, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బోయిన్‌పల్లి డివిజన్‌లో శనివారం వేలాదిమంది కార్యకర్తలు నిర్వహించిన ర్యాలీలో కూకట్‌పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నరసింహాయాదవ్‌తో కలిసి బోయిన్‌పల్లి డివిజన్‌లోని ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ బ్రహ్మ రథం పట్టారు. ప్రతి కాలనీలో ర్యాలీ నిర్వహించి బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవతరించిన తరువాత పదేళ్ళ కాలంలో చారిత్రాత్మకమైన పనులు చేసి చూపించామన్నారు. దశాబ్దాలుగా బోయిన్‌పల్లిలోని హస్మత్‌పేట చెరువు వద్ద ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడేవారని కానీ ఇక్కడ కల్వర్టు నిర్మించి చెరువును సుందరీకరించి బతుకమ్మ కుంటలు వంటివి ఏర్పాటు చేసి చూపించా మన్నారు. పూర్తిస్థాయిలో పనులు త్వరలోనే పూర్తవుతా యని అంతేకాకుండా గల్లీ గల్లీకి సీసీ రోడ్డు, ఇంటింటికి మంచినీరు నిరంతర విద్యుత్‌తో పాటు శాంతి భద్రతలకు ఎక్కడా విఘాతం కలగకుండా చేశామన్నారు. ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసే ముఖ్యమంత్రి మన కెసిఆర్ అని అందుకనే రాబోయే రోజుల్లో మళ్ళీ కారు గుర్తుకు ఓటు వేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# బిఆర్ఎస్‌కు మరోసారి అవకాశం ఇస్తే మహిళలు పుస్తెలు అమ్ముకోవాల్సిందే

**కూకట్‌పల్లి కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్**



ప్రచారంలో అభివాదం చేస్తున్న బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 18, ప్రభాతవార్త : బిఆర్ఎస్‌కు మరోసారి అవకాశం ఇస్తే మహిళలు పుస్తెలు అమ్ముకోవలసిందేనని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని అల్లాపూర్ డివిజన్ గాయత్రి నగర్, తులసి నగర్, లక్ష్మీ నగర్, బోరబండ వివిధ కాలనీలలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేస్‌తో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ సత్యంశ్రీరంగం, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము వేణు, విఠల్‌రెడ్డి పలువురు నాయకులు ప్రచారం చేశారు. వివిధ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్ కుటుంబాలు అధికార పార్టీ నియంతపాలనా విధానం ఇంకా ఎన్నాళ్ళు భరించాలి ఇక మేము భరించలేము, మేము సైతం అంటూ కాంగ్రెస్ బాటలో మాకు ఈ గేటెడ్ కమ్యూ నిటీల సమస్యలు తీర్చడానికి కాంగ్రెస్ పార్టీనే న్యాయం చేస్తుందని పేర్కొన్నట్లు చెప్పారు. కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ అడుగులో అడుగువేసి విజయం మనదే అని సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథ కాలతో పాటు ఇతర అంశాలు మేనిఫెస్టో చాలా అద్భుతంగా ఉన్నాయని, స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహా, మహిళా అధ్యక్షురాలు భారతమ్మ, యూత్ ప్రెసిడెంట్ పుల్లపు వేణు కనకయ్య, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో ప్రచారంలో దూసుకుపోతున్న ప్రకాశ్‌గౌడ్

**అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్న ప్రజానికం ■ హారతులిచ్చి ఆహ్వానిస్తున్న మహిళలు**



రాజేంద్రనగర్ నియోజకవర్గంలో
జోరుగా ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, నవంబర్ 18 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ప్రచారంలో దూసుకు పోతున్నారు. తన ప్రత్యర్థులకు అందనంత వేగంగా ప్రచారంలో ముందుంటున్నాడు. ఇప్పటికే ఓ మారు నియోజకవర్గంలోని శంషా బాద్, రాజేంద్రనగర్, గండిపేట్ మూడు మండలాలను చుట్టి వచ్చాడు. ఇంటింటి ప్రచారంతో పాటు, భారీ రోడ్‌షోలు సైతం నిర్వహించి నిత్యం ప్రజల నోళ్లలో నానుతున్నాడు. శంషాబాద్‌లో మండల అధ్యక్షులు చంద్రారెడ్డి, సీనియర్ నేత గణేష్ గుప్త, మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా మహేందర్‌రెడ్డిలు, బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లో మేయర్ మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, అధ్యక్షులు సురేష్‌గౌడ్‌లు, నార్సింగిలో సీనియర్ నేతలు మల్లేష్ ముదిరాజ్, చంద్రశేఖర్‌రెడ్డి, నర్సిహ్మా, చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ప్రకాశ్‌గౌడ్ ప్రచారాన్ని గ్రామ గ్రామాన హోరెత్తిస్తున్నారు. శనివారం శంషాబాద్‌లోని పెద్ద గోల్కొండ, చిన్న గోల్కొండ, సంఘీగూడ, హమీదుల్లానగర్ ప్రాంతాలలో భారీ రోడ్‌షోను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ 15.ఏళ్లుగా రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధికి రేయింబవళ్లూ కష్టపడ్డానని, మరోమారు గెలిపిస్తే అభివృద్ధిని పూర్తి చేస్తానన్నారు. పని చేసే వారికి అధికారంను అప్పగిస్తేనే ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ, అభివృద్ధిని వేగంగా చేయడం సాధ్యపడుతుందన్నారు. మూడోసారి కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత బహదూర్‌గూడ రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇప్పిస్తానని హామీనిచ్చారు. దేశంలోనే రైతులకు అండగా ఉంటూ అగ్రపీఠం వేసిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్‌దేనని తెలిపారు. ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మీ, కేసీఆర్ కిట్లు, రైతు బంధు, రైతు భీమా వంటి పతకాలు ఇంటింటికి చేరాయని, అవే మా గెలుపుకు ఉపకరిస్తాయని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు.

# వృత్తుల జీవితా ప్రతిభింభం 'పరంపర': జూలూరి గౌరీశంకర్



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న తెలంగాణ సాహిత్య అకాడమి అధ్యక్షుడు జూలూరి గౌరీశంకర్

హైదరాబాద్, నవంబరు 18 ప్రభాతవార్త: శిరంశెట్టి కాంతారావు లోతైన పరిశోధకులు అని తెలంగాణ సాహిత్య అకాడమి అధ్యక్షుడు జూలూరి గౌరీశంకర్ అన్నారు. శనివారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ సాహిత్య అకాడమి నవలల పోటీలో బహుమతి పొందిన నవల 'శిరంశెట్టి కాంతారావు రచన' 'పరంపర' పుస్తకావిష్కరణ కార్యక్రమం ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఎస్.రఘు అధ్యక్షతన జరిగింది. పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం జూలూరి గౌరీశంకర్ మాట్లాడుతూ తెలంగాణ సాహిత్య అకాడమి నిర్వహించిన నవలల పోటీలలో విజేతగా నిలిచిన నవల పరంపర అని అన్నారు. ఈ పరంపర నవలలో జీవితాలను, మరుగు భాషలను వెలుగులోకి తెచ్చారన్నారు. వృత్తి జీవితాల ప్రతిబింంభం పరంపర అని అన్నారు. ప్రొఫెసర్ ఎస్.రఘు మాట్లాడుతూ కాంతారావు బహుముఖ ప్రజ్ఞాశాలి అని అన్నారు. పరిశోధనాత్మక కథలు, నవలలు రాశారన్నారు. ప్రముఖ విమర్శకులు డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పరంపర ఒక బహుజన స్వరం అని అన్నారు. ఈ నవలను పరిచయం చేశారు. ధృవ ఫౌండేషన్ సభ్యులు దండెలక్ష్మణ్, దుండు మల్లేశం మాట్లాడారు. ఈ సభలో ప్రముఖ కవులు నాళేశ్వరం శంకరం, తంగిరాల చక్రవర్తి, అనంతోజు మోహనకృష్ణ, ఎ.అప్పలనాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన నిపునిత




కంటోన్మెంట్, నవంబర్ 18 ప్రభాతవార్త: ఆర్టీసి కంటోన్మెంట్ డిపోలో పనిచేస్తున్న ఏడిసి పబ్బ శ్రీనివాస్ కుమార్తె నిపునిత 67వ ఎస్.జి.ఎఫ్. రాష్ట్ర స్థాయి టోర్నమెంట్స్ 2023-24 స్విమ్మింగ్ టోర్నమెంట్స్‌లో గోల్డ్ మెడల్ సాధించింది. ఈ నెల 16 నుంచి 18 తేదీల్లో సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించిన రంగారెడ్డి స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ స్విమ్మింగ్‌పుల్ టోర్నమెంట్స్‌లో విజయం సాధించినందుకు ఆర్టీసి ఉద్యోగులు నిపునితను అభినందించారు.

## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ ఆగంరాజు ముదిరాజ్



బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరుతున్న కార్పొరేటర్

నిజాంపేట్, నవంబర్ 18, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు సందర్భంగా శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎన్ఎంసి 17వ వార్డు కౌసల్యనగర్ కాలనీలో కార్పొరేటర్ ఆగంరాజు ముదిరాజ్ ఎస్ఎస్‌కె ప్లాటీనం, ఏబిసి బ్లాక్స్, డిఎస్ఆర్ హర్షిత్ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్స్‌లో ప్రతి ఫ్లాట్‌కు వెళ్ళి, ప్రతి ఓటర్‌ను కలిసి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న వివేకానంద గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గన్నారు.

## పాట మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తుంది

చిక్కడపల్లి, నవంబరు 18 ప్రభాతవార్త: పాట మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తుందని సుప్రసిద్ధ నేపథ్య గాయనీ, నంది అవార్డుగ్రహీత సురేఖ మూర్తి అన్నారు. శనివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో బాలాజీ ఇంటర్నేషనల్ ఆర్ట్స్ ఫౌండేషన్, గ్లోబల్ సర్వీసెస్ అధినేత టి.రామోజీ ఆధ్వర్యంలో తెలుగు-హిందీ సినీసంగీత విభావరి కార్యక్రమం జరిగింది.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మినీ సైన్స్ ఫెయిర్ ఏర్పాటు

కొంపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త : దూలపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లల చేతుల మీదుగా శనివారం మినీ సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారు కావలసిన పరికరాలను అందించి పిల్లల చేత దగ్గరుండి సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించారు. దీనిని సందర్శించడానికి గ్రామంలోని కౌన్సిలర్, విద్యార్థుల తల్లిదండ్రులు విచ్చేశారు. పిల్లలు ఉత్సాహంగా పాల్గొని వారు తయారు చేసిన మోడల్ గురించి సవివరంగా ఇంగ్లీష్‌లో, తెలుగు భాషల్లో వివరించారు. ఈ కార్యక్రమాన్ని సందర్శించిన కౌన్సిలర్లు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, అగస్త్య ఇంటర్నేషనల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యకు ఆదరణ పెరుగుతుంది

**ఏకెఎస్ యూనివర్సిటీ తెలంగాణ ఇంఛార్జ్ సాంబశివయాదవ్**




కోర్సుల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సాంబశివయాదవ్, ఉషారాణి

హైదరాబాద్, నవంబర్ 18,ప్రభాతవార్త: రోజురోజుకు వ్యవసాయ విద్యకు ఆదరణ పెరుగుతుందని ఏకెస్ యూనివర్సిటీ తెలంగాణ ఇంచార్జ్ సాంబశివ యాదవ్ అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో విద్యాలయాలు, కళా శాలలు అగ్రికల్చర్ బిఎస్సీ కోర్సుని నిర్వ హిస్తున్నాని వీటిలో ఐసిఎఆర్ గుర్తింపు ఉన్న విశ్వవిద్యాలయంలో చాలా తక్కువ సీట్లు ఉండగా ఎక్కువ పీజులు ఉన్నాయన్నారు. ఆగుర్తింపు ఉండికూడా ఎకెఎస్ యూనివర్సిటీలో డొనేషన్ లేకుండా అత్యంత తక్కువ ఫీజుతో కోర్సులను అందిస్తున్నామని తెలిపారు. ఈవిశ్వ విద్యాలయంలో 20లాబొరేటరీస్, వంద ఎకరాల్లో వ్యవసాయ భూమి, ఎంతోమంది పిహెచ్‌డి ప్రొఫెసర్లతో కలిగి ఉందన్నారు. ఈయూనివర్సిటీ విద్యార్థులకు ఏడాదికి 20లక్షల జీతంతో కూడిన ప్యాకేజీతోపాటు భారతదేశంలోనే బెస్ట్ ప్రైవేట్ యూనివర్సిటీ ఔట్‌లుక్ సర్వే అవార్డు ,సోల్ ఆఫ్ ఇండియా అవార్డు ఇన్ హౌజ్‌ఆఫ్ లార్డ్ బ్రిటీష్ పార్లమెంట్‌లో అరుదైన గౌరవం లభించిందన్నారు. ఈకార్యక్రమంలో ఆయనతోపాటు ఉషారాణి, గణేశ్‌రెడ్డి, మురళీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో మరోసారి

# గులాబీ జెండా రెపరెపలాడడం ఖాయం

**బిఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ**

**బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి నియోజకవర్గంలో విస్తృత ప్రచారం**



ఖాజాగూడలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ

సైబరాబాద్ ప్రతినిధి, నవంబరు 18 ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో మరోసారి గులాభి జెండా రెపరెపలాడడం ఖాయమని శేరిలింగంపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డినగర్, అస్బెస్టాస్ కాలనీల్లో స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి ప్రచారం నిర్వహించారు. హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల్లో స్థానిక బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి అరెకపూడి గాంధీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలో బిఆర్ఎస్ నాయకుడు బాలింగ్ గౌతంగౌడ్ ఆధ్వర్యంలో ఇతర పార్టీల కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరగా, అరెకపూడి గాంధీ కండువాలతో వారిని ఆహ్వానించారు. మియాపూర్ డివిజన్ పరిధిలో నిర్వహించిన క్రిస్టియన్ మైనారిటీ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసీవనం వాసులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావుతో కలిసి గాంధీ పాల్గొన్నారు. శేరిలింగంపల్లి డివిజన్‌కు చెందిన యాదగౌడ్ కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా, బిఆర్ఎస్ కండువాతో అరెకపూడి గాంధీ ఆహ్వానించారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడలో శనివారం సాయంత్రం మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరెకపూడి గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, ఐటి శాఖమంత్రి కెటిఆర్‌ల సహకారంతో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లానని అన్నారు. ముఖ్యంగా నియోజకవర్గం అభివృద్ధి కోసం 9వేల కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గణేష్ ముదిరాజ్, రాజునాయక్, చెన్నంరాజు, రాగం జంగయ్యయాదవ్, రాజు ముదిరాజ్, దారుగుపల్లి నరేష్, నవాజ్, మల్లేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నోరి రాఘురామమూర్తి నాటికల సంపుటి ఆవిష్కరణ

చిక్కడపల్లి, నవంబరు 18 ప్రభాతవార్త: నోరి రఘురామ మూర్తి రచించిన 'పురుషుల దినోత్సవం-డోంట్ వర్రీ బీ హ్యాపీ' రెండు నాటికల సంపుటి ఆవిష్కరణ సభ శనివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత కళావేదికలో కళ్యాణి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగింది.

# ముంబై వలస జీవుల డిమాండ్లు అమలు చేస్తామనే పార్టీకి మద్దతు

**రాష్ట్రంలో 15 లక్షల మంది ఓటర్లు ఉన్నారు**




సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్

సైఫాబాద్, నవంబరు 18 ప్రభాతవార్త: ముంబై వలస జీవుల డిమాండ్లను అమలు చేస్తామని హామీ ఇచ్చే పార్టీకే తమ మద్దతు ఇస్తామని ముంబై తెలంగాణ బహుజన ఫోరం స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ముంబైకు వలస వెళ్ళిన జీవుల ఓట్లు ఇక్కడ 15 లక్షలకు పైగా ఉన్నాయని, తెలంగాణ ఉద్యమంలో తాము కీలక పాత్రను పోషించామని, తమ మాతృభూమి అయిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంలో భాగస్వాములుగా ఉన్నామని ఫోరం తెలిపింది. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫోరం ప్రతినిధులు సిరిపంగి రవీందర్, చుక్క అంజయ్య, కొమ్ము అంజయ్య, సి.హెచ్.గణేష్ ముదిరాజ్, మూలనివాసీ మాలజీ, గ్యార శేఖర్ తదితరులు మాట్లాడుతూ ముఖ్యంగా వలస జీవులకు రవాణా సౌకర్యం కల్పించడంలో అధికారంలోకి వచ్చే ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసి అమలు చేస్తామని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వలస జీవులకు అంబులెన్స్ ఏర్పాటు చేయాలని, శ్రమ జీవులకు షెల్టర్‌తో కూడిన 'తెలంగాణ కార్మిక భవన్' బికెసి ప్రాంతంలో ఏర్పాటు చేయాలని, దీపావళి-వేసవి సెలవుల్లో ముంబై నుంచి తెలంగాణకు ప్రైవేటు బస్‌ల రాకపోకల్లో ధరలు తగ్గించాలని, లగ్జరీ బస్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ప్రత్యేకంగా నిధిని కేటాయించాలని వారు కోరారు. గతంలో తమ సమస్యలపై తెలంగాణ ప్రభుత్వానికి, అధికారులకు పలు మార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవాలేదని వాపోయారు. ఇప్పటికైనా వలస జీవుల సమస్యలపై అన్ని రాజకీయ పార్టీలు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు.

# సూరారం బస్టాప్ వద్ద బిజెపి స్ట్రీట్ కార్నర్ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీశైలంగౌడ్

జీడిమెట్ల, నవంబర్ 18, ప్రభాతవార్త : సుభాష్‌నగర్ 130 డివిజన్, సూరారం బస్‌స్టాప్ వద్ద బిజెపి ఏర్పాటు చేసిన స్ట్రీట్ కార్నర్ సమావేశానికి కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ హాజరై ఎన్నికల్లో కమలం పువ్వుకు ఓటు వేసి బిజెపిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సమావేశానికి సూరారం కాలనీ సాయి బాబా నగర్ తదితర బస్తీల నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై బిజెపి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబద్దపు హామీలు, మాయ మాటలతో 9ఏండ్లు కుత్బుల్లాపూర్ ప్రజలను ఈ బిఆర్ఎస్ అభ్యర్థి మోసం చేసారన్నారు. మళ్ళీ బిఆర్ఎస్ అభ్యర్థికి ఓటేస్తే కుత్బుల్లాపూర్ ఆగం అవుద్ది. కాంగ్రెస్ అభ్యర్థికి ఎన్నికల సమయంలోనే ప్రజలకు గుర్తుకు వస్తారన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా నేను ప్రజలకు అందుబాటులో ఉన్నానని, సూరారం కాలనీ సర్వే నెంబర్ 107లో నెలకొన్న రిజిస్ట్రేషన్ సమస్యను పరిష్కరించి, పేదలందరికీ ఇండ్ల పట్టాలు ఇప్పిస్తానన్నారు. సూరారంని మంత్రి కెటిఆర్ దత్తత తీసుకుంటానని, దొంగ హామీలు ఇచ్చి, ఇప్పటికీ కన్నెత్తి చూడలేదన్నారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థుల మాటలు నమ్మితే, మళ్ళీ ఐదేండ్లు ఆగం అవుతామన్నారు. ఈనెల 30న ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా.ఎస్. మల్లారెడ్డి, సుభాష్ నగర్ డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పాండు బస్తీలో బిజెపిలోకి చేరికలు..** సుభాస్‌నగర్ డివిజన్ పాండు బస్తీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు భూసిరెడ్డి వాణి, ఏపూరి వినోద సుమారు 300మందితో కలిసి శనివారం కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఆయన బిజెపి కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. నిర్మల, సరితా, కౌసల్య, సంధ్య శివ, దేవేందర్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, మారుఫ్, ఉస్మాన్, యశ్వంత్‌రెడ్డి, సాయి మరో 300మంది కార్యరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులు వేధింపులు ఆపాలి

**తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్**




నూతన అధ్యక్షులు కందుకూరి శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

హైదరాబాద్, నవంబర్ 18, ప్రభాతవార్త: క్లియర్‌గా ఉన్నఫైల్స్‌కు కూడా విద్యుత్ అధికారులు ఇబ్బందులు సృష్టిస్తూ విద్యుత్ మంజూరు కోసం ఇబ్బందులు పెడుతున్నారని తెలంగాణ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం తీవ్ర ఆక్షేపణ తెలిపింది. ఈమేరకు శనివారం తెలంగాణ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కందుకూరి శ్రీనివాస్ ఆధ్యక్షతన జనరల్‌బాడీ సమావేశాన్ని సికింద్రాబాద్‌లోని ఓహోటల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంట్రాక్టర్లు తమ సమస్యలను విన్నవిస్తూ కొన్ని సర్కిళ్లలో తమ బినామీలతో పనులు చేయించాలనే నేపథ్యంలో ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. ఈకార్యక్రమంలో అసోసియేషన బాధ్యులు భాస్కర్, సత్యనారాయణ, రాజు, నాగయ్య, సలావుద్దీన్, మహేందర్, పుల్లారావు, సలహాదారులు మహారాజ్, సిద్దిరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహాయ సహకారాలతో అభివృద్ధి చేశాం

**ఇంకా అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే వివేకానంద**




సమావేశంలో మాట్లాడుతున్న వివేకానంద

నిజాంపేట్, నవంబర్ 18, ప్రభాతవార్త : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 9వ డివిజన్‌లోని భవ్యాస్ ఆనందంలో శనవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి వివేకానంద హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదిన్నరేళ్ల కాలంలో నిజాంపేట్ కార్పొరేషన్‌ను అందరి సహాయ సహకారాలతో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ఈ అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగించేందుకు మరోమారు ముచ్చటగా బిఆర్ఎస్ పార్టీని గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. అదేవిధంగా 9వ డివిజన్ కార్పొరేటర్ రజితా రవికాంత్ ఆధ్వర్యంలో టిడిపి బిజెపి పార్టీలను చెందిన పలువరు నాయకులు, మహిళలు ఎమ్మెల్యే కెపి వివేకానంద సమక్షమంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఎ.శశికాంత్‌చౌదరి, ఫణీంద్రచౌదరి, కె.శ్రీనివాస్‌చౌదరి, ఎ.శివరాం, రాజేశ్వరిరెడ్డి, సీత, వైశాలి, శశికళ, ఝాన్సీ, వాణి, లక్ష్మీ ఛటర్జీ, ఉమాలత, బుచ్చిబాబు, శశికాంత , యూసఫ్, ఎ.శ్రీనివాస్‌రెడ్డి, కెపిఆర్ అధ్యక్షులు శశి, దివ్యప్రభ, పీపీఆర్ హోమ్స్ రాజు, శ్రీమిత సొసైటి, వెంకట్‌రెడ్డిలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలా గోపాల్‌రెడ్డి, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, డిప్యూటీ మేయర్ ధనరాజ్‌యాదవ్, 9వ డివిజన్ కార్పొరేటర్ రజిత రవికాంత్, కార్పొరేటర్లు, కో అప్షన్ సభ్యులు, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో గులాబీ జెండా ఎగరాలి

**ఎమ్మెల్యే కెపి వివేకానంద**

జీడిమెట్ల, నవంబర్ 18, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద శనివారం జరిగిన చేరికల కార్యక్రమంలో 126 జగద్గిరిగుట్ట డివిజన్ బిఆర్ఎస్ నాయకులు సయ్యద్ రషీద్ ఆధ్వర్యంలో రింగ్ బస్తీకి చెందని పలువురు యువకులు, మహిళలు ఎమ్మెల్యే కెపి వివేకానంద సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదేళ్ళ కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధిని సీఎం కెసిఆర్ ఆశీస్సులు, మంత్రి కెటిఆర్ సహాయ సహకారాలతో ఎంతో అభివృద్ధి చేశామని రానున్న రోజుల్లో కూడా మరింత అభివృద్ధి చేపడుతామన్నారు. పార్టీలో నూతనంగా చేరినవారు మనం చేసిన అభివృద్ధిని, మానిఫెస్టో ద్వారా చేపట్టబోయే ప్రగతిని ప్రజలకు వివరించి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నెంబర్‌పై ఓటు వేసి భారీ మెజార్టీ వచ్చే విధంగా పని చేయాలన్నారు. అనంతరం శోభరాణి, జితేందర్ పటేల్, సుష్మాదేవి, అంజలిసింగ్, రాజమణి, జయశ్రీ, చిరంజీవి, క్రిష్ణ, లక్ష్మణ్, హిమచరణ్, పూజామా, సాగర్ పటేల్‌లు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ వేణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్పుకోసం ఎల్‌జెడికి మద్దతివ్వండి

**లోక్‌తాంత్రిక్ జనతాదళ్ రాష్ట్ర అధ్యక్షులు రత్నం బూరగ**



సమావేశంలో మాట్లాడుతున్న రత్నం బూరగ, భక్తవత్సలం, అజయ్ తదితరులు

హైదరాబాద్, నవంబర్ 18,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని మార్పుకోసం మూడో కూటమిగా 86స్థానాల్లో పోటీ చేస్తున్న తాము 61స్థానాల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని తెలంగాణ లోక్‌తాంత్రిక్ జనతాదళ్‌ను గెలిపించాలని ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షులు రత్నంబూరగ కోరారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన వ్యవస్థ కోసం, మార్పుకోసం ఓటర్లను తిరిగి యజమాను లుగా చేయడటం కోంస, విద్య, ఉద్యోగాలు, వైద్య, ప్రభుత్వ సేవలు పరిపూర్ణంగా ప్రజలందరికీ అందటం కోసం ప్రజలు లోక్‌తాంత్రిక్ జనతాదళ్‌ను గెలిపించాలని ఆయన కోరారు. దేశంలో మూడవ కూటమిగా తెలంగాణ నుంచే ఆరంభం కానుందని, ముఖ్యమంత్రి ఒక ఎంఎల్‌ఏ ,ప్రధానమంత్రి ఒక ఎంపి అన్న విషయం మరువద్దన్నారు.

## విద్యుత్ తీగల వలన వాహనదారులకు పొంచి ఉన్న ప్రమాదం

**కొమురవెల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త:**
కొమురవెల్లి మండలం ఐనాపూర్ గ్రామం నుంచి ఎల్లమ్మ గుడి మధ్యల రోడ్డుకు అతి సమీపంలో విద్యుత్ తీగల ఉండడంతో రోడ్డుపై వెళ్లే వాహనాలకు ప్రమాదం పొంచి ఉంది లారీలలో ఏమాత్రం కొంచెం ఎత్తుగా ఉన్న కరెంటు తీగల వలన వాహనదారులకు ప్రమాదం కలిగే అవకాశం ఉండడంతో లారీ వాహనాదారులు కరెంటు తీగలకు కర్రల సహాయంతో పైకి లేపి వెళ్లే పరిస్థితి నెలకొంది. విద్యుత్ అధికారలు, అర్అండ్బి పట్టించుకున్న పాపానపోవడం లేదు. రోడ్డుపై వెళ్లే పెద్ద పెద్ద వాహనాలకు ప్రమాదం జరగక ముందే కరెంటు తీగలను పైకి లేపాలని ప్రజలు కోరుతున్నారు. కరెంటు తీగలను వెంటనే పైకి లేపాల్సిన అవసరం ఉందని మండల బిజెపి అధ్యక్షులు వల్లపురెడ్డి వెంకట్రెడ్డి అధికారులను కోరారు.

## బీఆర్ఎస్‌లో చేరిన మాజీ పిఎస్ఎస్ డైరెక్టర్

**ధారూర్ నవంబరు18,ప్రభాతవార్త :**
ధారూర్ మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ క్రిష్టఫర్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో మండల సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి,మండల రైతుబంధు అధ్యక్షుడు వెంకట య్య ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో సర్పం చ్ రామచంద్రయ్య,ఉప సర్పంచ్ ఊలేందర్,సీనియర్ నాయకులు చంద్రయ్య, పోచయ్య,ప్రవీణ్ కుమార్,భరత్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రచారం

**యాచారం నవంబరు18,ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు పనిచేయాలని, యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని పార్టీ సీనియర్ నాయకులు గోరేటి గణేష్ పేర్కొన్నారు.శనివారం మండల పరిధిలోని తమ్మలోనిగూడ గ్రామంలో విస్తృత స్థాయి ప్రచారం చేపట్టారు. తమ్మాలోనిగూడ గ్రామంలో రంగారెడ్డి గెలుపే లక్ష్యంగా ఇంటింటికి తిరిగి చేయి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. బీఆర్ఎస్ చేపట్టిన ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేశారు.

## చేవెళ్ల గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

**శంకర్‌పల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త:**
ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా చేవెళ్ల గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగర డం ఖాయమని బిఆర్ఎస్ నాయకుడు మహమ్మద్ ఎజాస్ ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని అన్నారు. ఆయన శనివారం నాడు మాట్లాడుతూ చేవెళ్ల గడ్డపై కాలె యాదయ్య గెలవడమే కాకుండా ముచ్చటగా మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అవడం కూ డా ఖాయమని అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పేర్కొన్నారు. చేవెళ్ల నియోజకవర్గం ప్రజలు బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని కంకణం కట్టుకున్నారని తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి కాలె యాదయ్యను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**మర్పల్లి నవంబర్ 18 ప్రభాతవార్త :**
శనివారం నాడు మర్పల్లి మండలంలోని దార్గులపల్లి,బిల్కల్ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ప్రతి ఇంటికి వెళ్లి 6గ్యారెంటి పథకాలు వివరించారు.అబ్బదాలకోరు బిఆర్ఎస్ పార్టీని ఓడించాలని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మాజి మంత్రి గడ్డం ప్రసాద్‌ను అదిక మేజారిటితో గేలిపించా లని వారు కోరారు.ఈ కార్య క్రమంలో జిల్లా గ్రాంథలయ మాజి చైర్మన్ కోండ ల్‌రెడ్డి,మండలపార్టి అధ్యక్షులు రవి,నాయకులు సుభాష్ యాదవ్ పట్లూర్ ఎంపిటిసి స్వాప్నసురేష్, నాయకులు సురేష్ కుమార్,శేఖర్ యాదవ్,సజివరెడ్డి, పాండు నాయక్, ఆదరమ్‌సింగ్, నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## పాకలపాటి అర్పితకు కామర్స్‌లో డాక్టరేట్

**మొయినాబాద్, నవంబర్ 18 ప్రభాతవార్త:**
మొయినాబాద్ మండలం తోల్కట్ట ప్రాంతంలో ఉన్న వికారాబాద్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ మహిళా డిగ్రీ కళాశాలలో కామర్స్ లెక్చరర్‌గా పని చేస్తున్న పాకలపాటి అర్పిత కామర్స్‌లో పిహెచ్‌డి పట్టా పొందారు. ఈ మేరకు ఉస్మానియా విశ్వవిద్యాలయం శనివారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఖమ్మం జిల్లాకు చెందిన డా. అర్పిత గత 2019 నుంచి మహిళా డిగ్రీ కళాశాలలో కామర్స్ లెక్చరర్‌గా పని చేస్తున్నారు. ఆచార్య వి ఉషాకిరణ్ పర్యవేక్షణలో ఇంపా క్ట్ ఆఫ్ వర్క్ లైఫ్ బ్యాలన్స్ ఆన్ జాబ్ సాటిస్ఫాక్షన్ అండ్ జాబ్ ఫర్ఫామెన్స్, ఆన్ ఎవిడెన్స్ ఫ్రం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సి యల్ డిగ్రీ కాలేజెస్ అనే అంశంపై ఉస్మానియా యూనివర్శిటీలో సిద్ధాంత గ్రంథం సమర్పించి పిహెచ్‌డి పట్టా పొందారు. డా.అర్పితను సహచర అధ్యాపకులు, కుటుంబ సభ్యులు డాక్టరే ట్ పొందినందుకు హర్షం వ్యక్తం చేశారు. పిహెచ్‌డి అవకాశం కల్పించిన యూ నివర్శిటీ వైస్ చాన్సలర్‌కు, రిజిస్ట్రార్‌కు, గైడ్ ఆచార్య వి ఉషాకిరణ్‌కు, సిద్ధాంత గ్రంథం సమర్పించడంలో తనను ప్రోత్సహించిన భర్త వినయ్‌కుమార్‌కు, కుటుంబ సభ్యులకు,కాలేజీ ప్రిన్సిపాల్ డా.కె.శ్రీనివాస్ శర్మకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## ఓం స్వామియో..శరణం అయ్యప్ప

### -స్వామి నామస్మరణతో మారుమోగిన దేవాలయం

**నందిగామ నవంబరు18,ప్రభాతవార్త :** నందిగామ మండల కేంద్రంలో ఉన్న అయ్యప్ప దేవాలయంలో పవిత్ర కార్తీక మాసపు పవిత్ర దినాలను పురస్కరిం చుకోని శనివారం అయ్యప్ప భక్తులు మాలాధారణ కార్యక్రమం అత్యంత భక్తిశ్ర ద్ధలతో జరిగింది.గురుబ్రహ్మ శ్రీశ్రీశ్రీ సతీష న్ నాయర్ గురుస్వామి తనయుడు గిరిష్ నాయర్ ఆధ్వర్యంలో శనివారం మాలధారణ కార్యక్రమం చేపట్టడం జరిగిం ది.నందిగామ మండలంతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుండి మాలధారణ చేయడం కోసం వచ్చిన భక్తులతో అయ్యప్ప స్వాములతో అయ్యప్ప నామస్మరణతో అద్యంతం ఆధ్యాత్మి వాతావరణం నెలకొంది.మాలదారణలో గురు స్వాములు కావలి ప్రభాకర్,జెట్టావత్ లక్ష్మణ్ నాయక్,స్వాములు వీరు,వినోద్ నాయక్‌లతో పాటు పలువురు స్వాములు ఉన్నారు.

## మీ సేవలకు శుభాభివందనాలు

### -మేకగూడ మాజీ ఎంపిటిసి బసప్ప

**నందిగామ నవంబరు18,ప్రభాతవార్త :** అభివృద్ధే లక్ష్యంగా...సమాజ సేవే మార్గంగా సమాజ వికాసంలో ప్రత్యేకతను చాటుకుంటూ నాట్కో సంస్థలో పనిచే స్తూ ముప్పై సంవత్సరాలు పూర్తి చేసుకున్న నాట్కో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సదాశివరావు నన్నపనేనికి శనివారం నందిగామ మండలం మేకగూడ మాజీ ఎంపిటిసి,అడ్వకేటు మోముల బసప్ప ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఉమ్మడి మండలాల్లో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే నాట్కో సంస్థ వ్యవస్థాపకులు నన్నపనేని వెంకటయ్య చౌదరి,నాట్కో చైర్మన్ రాజీవ్ ననపనేనికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## చదువుపై ఆసక్తిగా ఉండాలి..!

**మాడ్గుల, నవంబర్ 18, ప్రభాతవార్త:** రోజురోజుకి మారుతున్న సమాజంలో భవిష్యత్తును తీర్చిదిద్దాలంటే పుస్తక పఠనం ముఖ్యమని రెయిన్‌బో పాఠశాల డైరక్టర్ మంతాపురం జగన్ అన్నారు.విద్యార్థులకు పాఠ్య పుస్తకాలే కాక ఇతర సామాజిక, చరిత్ర, వికాస పుస్త కాలను ఎమ్మెస్కో బుక్స్ విజయవాడ వారి సహకారంతో పాఠశాలలో సంచార గ్రంథాల యాన్ని ఏర్పాటు చేసి అనేక పుస్తకాలను పరిచయం చేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొని విజవంతం చేశారు. పాఠశాల ప్రెన్సిపాల్ శ్రీకుమార్, సిబ్బంది ఉన్నారు.



సంచార గ్రంథాలయం వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది

# ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రశాంత్‌జీవన్‌పాటిల్

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
ఓటర్ సమాచార చీటి అందనివారు 1950 టోల్ ఫ్రీ నెంబురుకు ఫోన్ ద్వారా లేదా బూత్ లెవల్ అఫీసర్‌ని గానీ సంప్రదించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రధాన ఎన్నికల అధికారి జారీ చేసిన ఓటరు అవగాహన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈనెల 16 తేదీ నుంచి సిద్ధిపేట జిల్లాలోని ఇంటింటికి ఎన్నికల బూత్ లెవెల్ అఫీసర్ల ద్వారా ఓటరు సమాచార చీటిని పంపిణీ చేయడం జరుగుతుం దన్నా రు. చీటితో పాటు ప్రధాన ఎన్నికల అధికారి పంపిన ఓటర్ అవగాహన కరపత్రాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఓటర్ సమాచారా చీటిలో ఓటరు నియోజకవర్గం, గ్రామం,పోలింగ్ కేంద్రం, ఐడి కార్డు నంబర్ ఎన్నికల సంఘం వెబ్‌సైట్ ఓటరు హెల్ప్ లైన్ నెంబరు 1950, ఎన్నికల పోలింగ్ తేదీ ఈనెల 30, సమయం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివరాలు ఉన్నాయన్నారు. ఓటర్లు ఎవ రికైనా ఓటర్ సమాచార చీటీ అందకుంటే టోల్ ఫ్రీ నంబరు 1950 కి లేదా నేరుగా ప్రాంత ఎన్నికల బూత్ లెవెల్ అఫీసర్‌ను సంప్రదించి ఓటరు సమాచార చీటీని పొందా లన్నారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నైతికంగా నిర భయంగా ఓటు వేయా లన్నారు. డబ్బులు తీసుకోవడం ప్రలోభాలకు లొంగి ఓటు వేయొద్దన్నారు. కార్యక్రమంలో బిఎల్ఎ జిల్లా జిల్లా కలెక్టర్‌కు ఓటర్ సమాచార చీటీ, అవగాహన కరపత్రాన్ని అందజేశారు.



ఓటరు సమాచార చీటీ, అవగాహన కరపత్రాన్ని అందిస్తున్న దృశ్యం



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న వికారాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు అనంద్

**కోట్‌పల్లి నవంబరు 18, ప్రభాతవార్త;**
గత పాలనలో కాంగ్రెస్ పార్టీ రైతులను యెతలు వెట్టి నేడు ఏతులు చెపుతున్న కాంగ్రెస్ పార్టీని ఎల్లలు దాటి ఎల్లగొడుదామని వికారాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు అనంద్ అన్నారు. శనివారం నాడు మోమిన్‌పేట్ మండలంలోని కేసారం,ఇజ్రా చిట్టంపల్లి, సయ్యద్ ల్లీపూర్ గ్రామాలల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా అయన పాల్గొన్ని మాట్లాడారు.కష్టాలు వస్తే దేవుళ్ళను గుర్తించుకుంటాం కానీ తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ కష్టం వచ్చిన ప్రతి సందర్భంలో ఒక సంక్షేమ పథకాన్ని అందించి కష్టాలో తోడుంటున్న కేసీఆర్ సర్కార్‌ను మరోసారి దీవించాలన్నారు. గత పాలనలో కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమిలేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు, వికారాబాద్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురువ వేయడం ఖాయమన్నారు.గత పానలో కాంగ్రెస్ పార్టీ పింఛన్లు రూ,200, వందలు ఇవ్వడం జరిగిందని ఇప్పుడు బీఆర్ఎస్ పాలనలో రూ,3 వేలు ఇవ్వడం జరుగుతుందన్నా రు, ఈ ఎన్నికలో మొదటి సంఖ్యలో ఉన్న కారుగుర్తుకు ఓటు వేసి భారీ మోజా ర్టీతో గెలిపించాలని ఓటర్లు కోరారు. ఈకార్యక్రమంలో కేసారం సర్పంచు నర్సిము లు, మాజీ సర్పంచు అనంతయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్



మేకవనంపల్లి గ్రామంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్

**కోట్‌పల్లి,నవంబరు 18, ప్రభాతవార్త;**
మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్ పార్టీకి ఓటుతో సమాధానం చెపుదామని వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ అన్నారు,శనివారం మోమిన్‌పేట్, మండలంలోని రావులపల్లి, కోత్తకోల్కుంద, మేకవనంపల్లి,గ్రామాలల్లో అయన ఎన్నికల ప్రచారం లో భాగంగా అయన పర్యాటించారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ.గత కాంగ్రెస్ పార్టీ హయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాల పాలనలో అభివృద్ధి కుంట పడి తాగుబోతు తెలంగాణగా తయ్యారైందన్నారు.వికారాబాద్‌లో అభివృద్ధి చేసిన అని ప్రగాల్బాలు పలికే ఎమ్మెల్యే ఎక్కడ అభివృద్ధి చేశారో చూపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. గతంలో కుడా ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు, పింఛన్లు, ఆరోగ్య శ్రీ ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకోచ్చిన ఘనత ఒక కాంగ్రెస్ పార్టీకే దక్కుతుం దన్నారు, ఈ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మోజార్టీతో గెలిపించాలని అయన పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కుటుంబ పాలన అంతమొందించాలి

**షాబాద్, నవంబర్ 18, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో కుటుంబ పాలన అంతమొందించాలంటే బీజేపీని గెలిపించాలని మాజీ ఎమ్మె ల్యే, బీజేపీ అభ్యర్థి కె.ఎస్ రత్నం సతీమణి ప్రమీల అన్నారు. శనివారం మండల పరిధి లోని కుమ్మరిగూడలో బీజేపీ అభ్యర్థి కె.ఎస్ రత్నంను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇం టింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... రాష్ట్రంలో బీజేపీ అధికారంలో వస్తుందన్నారు.చేవెళ్ల అభివృద్ధిని విస్మరించిన బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని, చేవెళ్ల గడ్డపై కాషాయం జెండా ఎగరేద్దామన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలో ఉంటేనే గ్రామాలు త్వరితగతిన అభివృద్ధి చెందుతా యన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కిరణ , అధికార ప్రతినిధి శ్రీధర్‌రె డ్డి, స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, నాయకులు రవీందర్‌రెడ్డి, మాణెయ్య, మహేందర్, నారాయణ, గోవర్ధన్, సత్యం, నరేందర్‌రెడ్డి, మహేష్, రవిగౌడ్ ఉన్నారు.



ప్రచారం చేస్తున్న బీజేపీ అభ్యర్థి కె.ఎస్ రత్నం సతీమణి ప్రమీల



తాండూరులో ప్రచారం చేస్తున్న మనోహర్‌రెడ్డి

**తాండూరు, నవంబరు 18, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా తాండూరులో హస్తం హవా కొనసాగుతుంది. కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రచారానికి అడుగడుగా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. శనివారం తాండూరు మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగింది. పట్టణంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ప్రచార ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు అభివాదం చేస్తూ.. చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని సాయిపూర్ తాతగుడి నుండి ప్రారంభించిన ర్యాలీ యాదిరెడ్డి చౌక్, అంబేద్కర్ చౌక్, ఐబీ రోడ్ మీదుగా డిఎస్పీ కార్యలయం, సమద్ ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకు నాయకులతో కలిసి తిరుగుతూ.. కాంగ్రెస్ అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై, కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ స్కీములపైప్రజలకు అవగాహ న కల్పించారు. రోడ్డు వెంబడి ఉన్న కిరాణ, పాన్‌షాప్, హోటల్ నిర్వహకులను స్వయంగా పలకరిస్తూ వారికి హస్తం గుర్తుకు ఓటువేయాలని కోరారు. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తు న్న అవినీతి పాలనపై మండిపడ్డారు. తాండూరు ప్రాంతంలో ఉన్న విలువైన వనరులను బీఆర్ఎస్ నాయకులు దోచుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కేవలం సీఎం కేసీఆర్ కుటుంబానికి, తాండూరు నియోజకవర్గంలో రోహిత్‌రెడ్డి కుటుంబానికి మాత్రమే లాభం జరగిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని తాండూరులో అరాచక పాలనకు చరమగీతం పాడుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు సునితాసంపత్, మాజీ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల రత్న మాల, కౌన్సిలర్ నీరజా, అబ్దుల్ రజాక్, సీనియర్ నాయకులు అబ్దుల్ రావూఫ్, బాల్‌రెడ్డి, మసూద్, బంటు వేణు, రాష్ట్ర నాయకురాలు సుజాత, పట్టణ అధ్యక్షు లు హబీబ్, మాజీ కౌన్సిలర్లు సోఫియా బేగం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్, మహిళా నాయకురాలు మాధవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం



దమ్మాయిగూడ మున్సిపాలిటీలో తనకు ఓటు వేయాలని కర పత్రాలను ఇస్తున్న మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్

**కీసర,నవంబరు18,ప్రభాతవార్తః**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మేడ్చల్ నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.శనివారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో భవానీనగర్ కాలనీలో, 6వ వార్డు రామలింగేశ్వర కాలనీలలో కార్నర్ మీటింగ్‌లలో ఆయన పాల్గొన్నా రు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడు తూ రాబోయేది ఇందిరమ్మ పాలన అని అందుకే కాంగ్రెస్ పార్టీలోకి వివిద పార్టీల నుండి వస్తున్నారని అన్నారు.ఈ రెండు వార్డులలో ఒక్కరికైనా డబుల్ బెడ్ రూం ఇండ్లు వచ్చాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు రాలేదని అన్నారు.మేడ్చల్ నియోజ కవర్గంలోనే అత్యధికంగా బిసి ఓటర్లు ఉన్నారని ఈ ప్రాంతంలో ఎంత మందికి బిసి బంధు ఇచ్చారని అన్నారు.ప్రధాన సమస్యగా ఉన్న మురికి కాలువ,సీసీ రోడ్లను వేయకుండా తీరా ఎన్నికల కోడ్ వచ్చాక కొబ్బరికాయ కొట్టారని అన్నా రు.మంత్రి మల్లారెడ్డి భవానీనగర్ కాలనీలో ఒక ప్రభుత్వ పాఠశాలను మంజూరు చేయించలేక పోయారన్నారు.ఈ ఒక్క సారికి తనకు అవకాశమిస్తే కాలనీలలో ఉన్న సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,కౌన్సిలర్లు గోగుల సరిత,వెంకటేష్,మాజీ సర్పంచ్ రామారం వెంకటేష్ గౌడ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన మూడిండ్ల దేవదాస్

**కోట్‌పల్లి,నవంబరు 18, ప్రభాతవార్త;**
కోట్‌పల్లి మండల పరిధిలోని ఎన్నారం గ్రామంలో శనివారం నాడు మాజీ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు మూడిండ్ల దేవదాస్. చేవెళ్ళ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి పిలుపు మేరకు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే మెతుకు అనంద్ రాజకీయ కార్యకలాపాలు, నిస్వార్థ సేవకు నిత్యం ప్రజల కొరకు పనిచేస్తున్న నాయకుడు కేవలం ఆనంద్ అని మాత్రమే అని గమనించి ఇక మీదట బీఆర్ఎస్ పార్టీకి కలిసి పనిచేస్తామన్నా రు. ఈకార్యక్రమంలో సిరిపూరం సర్పంచ్ మల్లయ్య,కోట్‌పల్లి ఎంపీపీ, శ్రీనివాస్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అనిల్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ దశరథ్‌గౌడ్. మండల సహ కార సంఘం చైర్మన్ రాంచెంద్రరెడ్డి, మండల సర్పంచుల సం ఘం అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్, నాయకులు యాకుబ్. కొం డల్ రెడ్డి, జిన్నారం ఎంపీటీసీ బంద య్య, ఎన్నారం మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, కావాలి రవీందర్, అనిల్, కుమార్, రాంచెం దర్, బాలేష్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

**ఆదిభట్ల నవంబరు18,ప్రభాతవార్త :**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీల్లో గల ఎంపి పటేల్ గూడ గ్రామంలో తెలుగుదేశం పార్టీకి సంబంధించి న దాదాపు 150మంది కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీలో వీరందరూ చేరికతో మరింత బలపడిందని కాంగ్రెస్ పార్టీ తప్పకుండా తమ జెండాని ఇబ్రహీంపట్నంలో ఎగరవేస్తుందని దీమా వ్యక్తం చేశారు.గత 15 సంవత్సరాలుగా ఇబ్రహీంపట్నంలో ఎమ్మెల్యేగా ఉన్న మం చిరెడ్డి కిషన్ రెడ్డి ప్రజలను గాలికి వదిలేసి వేల కోట్లు సంపాదిం చుకున్నారని అన్నారు.ఆదిభట్ల మున్సిపాలిటీలో ఎక్కడ చూసిన గుంతలు రోడ్డు ఉన్నాయని, చదువుకున్న యువకులందరూ నిరుద్యోగులుగా మిగిలిపోయారని వాపోయారు.కెసిఆర్ ప్రభు త్వం ఉద్యోగ ప్రకటనలు ఇవ్వకుండా యువకులను మోసం చేస్తుందని యువకులందరూ గమనించాల్సింది‌గా కోరారు.మనం దరం కలిసి పార్టీని విజయం వైపు తీసుకెళ్లాలని సూచించారు.

## గుండెపోటుతో ఎంపిఓ పాండునాయక్ మృతి

**బొంరాస్‌పేట్,నవంబర్18,ప్రభాతవార్త ః**
బొంరాస్‌పేట్ మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎంపిఓ పాండునాయక్ శనివారం ఉదయం 5గంటలకు గుండెపోటుతో మృతి చెందడం జరిగింది.మండల పరిషత్ కార్యాలయం అవరణలో ఇంచార్జ్ ఎంపిడిఓ వెంకన్నగౌడ్, కార్యాలయ సిబ్బంది అయన చిత్రపటంకు నివాళులు అర్పించా రు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూఎంపిఓ గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధకరం,అయన ఆత్మకు శాంతి చేకు రాలని వారు కోరారు.2019లో షాద్‌నగర్ నుండి ఎంపిఓగా పదోన్నతిపై బొంరాస్‌పేట్ మండలంకు రావడం జరిగిందని అయన ఇంచార్జ్ ఎంపిడిఓగా కూడా విధులు నిర్వహించడం జరిగిందన్నారు.అయన మృతి పట్ల మండలంలోని ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు,తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## ప్రపంచకప్‌లో టీం ఇండియా విజయం సాధించాలి

**బొంరాస్‌పేట్,నవంబర్18,ప్రభాతవార్త ః**
ఆదివారం జరుగబోయే క్రికెట్ ప్రపంచకప్‌లో ఇండియా ఘన విజయం సాధించాలని తుంకిమెట్లలోని శ్రీ విద్యాజ్యోతి పాఠశా ల విద్యార్థులుఇండియా ఆకారంలో కూర్చొని టీం ఇండియాకు శుభాకాంక్షలు తెలియజెశారు.ఈ కార్యక్రమంలో కరస్పడెంట్ శేఖర్, ఉపాధ్యాయులు కుర్మయ్య,లలిత, మాధవి,అర్చన, శ్రావణి,జ్యోతి,అలీవేలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేయని బీఆర్ఎస్ పార్టీ మనకొద్దు

### - కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాహిద్‌మియా

**కోట్‌పల్లి,నవంబరు 18, ప్రభాతవార్త;** వికారాబాద్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని అలాం టి బీఆర్ఎస్ పార్టీకి మనకోద్దు అని అభివృద్ధి పనులు చేసే కాంగ్రెస్ పార్టీకే ఓటు వేసి గెలిపించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాహిద్‌మియా అన్నారు.శనివారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఎన్నిక ల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈకా ర్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచుల సం ఘం అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, మాధవ్, బంద య్య,శశికుమార్, లవకుమార్, ఖదీర్, పరీధ్, మాజీ ఉప సర్పంచు హన్మంతురెడ్డి, సుభాన్‌రెడ్డి, మధుసుధన్‌రెడ్డి,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌ల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలి

### -ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ ముదిరాజ్



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్

**తాండూరు, నవంబరు 18, ప్రభాతవార్త :**
ముదిరాజ్‌ల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని.. ఓట్ల కోసం మభ్యపెట్లే నాయకులను నమ్మవద్దని.. ముదిరాజ్ తల్లి రుణం తీర్చుకోవాలని తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ అన్నారు. ముదిరాజ్‌లు రాజ్యాధికారంలో రావాలనే నినాదం తో శనివారం తాండూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్, ముదిరాజ్ చైతన్య వేధిక రాష్ట్ర అధ్య క్షులు శివకుమార్‌లు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్‌లకు గౌరవం ఇవ్వని ఏ రాజకీయ పార్టీల అభ్యర్థుల తరపున ప్రచారం చేయ వద్దని తెలిపారు. తాండూరు నియోజకవర్గంలో ముదిరాజ్‌లు అంతా ఏకమై ముదిరాజ్ బిడ్డను గెలిపించుకోవాలని అన్నారు. ముదిరాజ్ జాతిని అవమాన పరిచి ఒక్క బీఫామ్ కూడా ఇవ్వని పార్టీలకు ముదిరా జ్‌లు ఎందుకు ఓటు వేయాలని, అభ్యర్థుల తరపున ఎందుకు ప్రచారం చేయాలని ప్రశ్నించారు. ముదిరాజ్‌ల ఓట్లను దొరల కాళ్ల దగ్గర పెట్టటానికి ప్రచారం చేస్తున్న దొంగ నాయకులకు ఎదురుదాడి తప్పదని హెచ్చరించారు. ముదిరాజ్ తల్లి రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైం దని అన్నారు. జాతి ప్రయేజనాలే ముఖ్యమని, ముదిరాజ్ యువత రాజకీయ ప్రవేశం చేయాలని, మన వాటా మనం సాధించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగన్ ముదిరాజ్, నరేందర్, బాల్‌రాజ్, కనకయ్య, గోపాల్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల బెడదతో ప్రజల ఇక్కట్లు..పొంచిఉన్న రోగాలు

**ఘట్‌కేసర్, నవంబర్ 18, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలంలో దోమల బెడద తీవ్రరూపం దాల్చింది. దోమల సమస్యలో పలు గ్రామాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సాయంత్రం అయితే చాలు బయట ఉండలేని పరిస్థితి నెలకొందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మూసి కాలుష్యం, పారిశుద్యం లోపంతో దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అసలే చలికాలం కావడంతో జనాలకు దోమల బెడద కంటికి నిద్రలేకుండా చేస్తున్నది. మూసీ మురికి నీటితో నిండిన చెరువులు, నారాయణరావుచానల్ పరిసర గ్రామాల్లో సమస్య అధికంగా ఉంది. లక్ష్మినారాయణచెరువు, ఎరుమల్లెవాగులో గుర్రపు డెక్క ఆకు పేరుకుపోగా దోమల సంఖ్య పెరిగిపోతుంది. లక్ష్మినారాయణచెరువు, నాడెంచెరువు, కుమ్మరికుంట చెరువుల్లో మురికి నీటి కారణంగా దోమల ప్రభావం అధికంగా ఉంది. కాలుష్యపు జలాలతో వరిపంటలు పండిస్తున్న గ్రామాల్లో దోమల తీవ్రత పెరుగుతున్నది. అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా దోమల సమస్యపై చర్యలు తీసుకోవడం లేదని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. పలు గ్రామాల్లో గ్రామం చివరన డ్రైనేజీ నీటితో పెద్ద మురికి కుంటలు ఏర్పడి దోమలకు ఆవాసంగా మారుతుంది. గ్రామాల్లో పారిశుద్య చర్యలు తీసుకుంటున్నామని పంచాయతీ సిబ్బంది చెబుతున్నా దోమల సమస్యకు మాత్రం పరిష్కారం దొరకడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫాకింగ్ యంత్రాలు కొన్ని పంచాయతీల్లో ఉన్నప్పటికి నిర్వహణ లేక మూలన పడేశారు.

